నమస్తే తెలంగాణ
Telangana Today

# నిపుణ

నమస్తే తెలంగాణ
హైదరాబాద్, మంగళవారం 17 సెప్టెంబర్ 2024
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna



# 'పారా' పతకాలు పెంచుతూ.. దేశ కీర్తిని చాటుతూ



పోటీ పరీక్షల ప్రత్యేకం
కరెంట్ అఫైర్స్

- నాలుగేళ్లకు ఒకసారి జరిగే ఒలింపిక్స్‌కు ఏ మాత్రం తీసిపోని విధంగా పారాలింపిక్స్ ఆగస్ట్ 28న ప్రారంభమై సెప్టెంబర్ 8న ముగిశాయి. లక్ష్యసాధనకు వైకల్యం అడ్డాకాదని నిరూపించే భారత పారావీరులు పారిస్ పారాలింపిక్స్‌లో సత్తా చాటారు. విధిని ఎదిరించే సంకల్ప బలం వారిది. వైకల్యాలను అధిగమించి సంకల్ప బలంతో భారత పారా అథ్లెట్లు పతకాల వేటలో దూసుకెళ్లారు. చేతులు లేకుండా బాణాలు వేయడం, బ్లేడ్స్‌తో పరుగెత్తడం, కుర్చీలో కూర్చొని టీటీ లాంటి ఆటల్లో ప్రతిభ చూపి, అంచనాలను అందుకుంటూ భారత దివ్యాంగ క్రీడాకారులు పారాలింపిక్స్‌లో రికార్డు స్థాయిలో పతకాలు సాధించారు. 25 పతకాలే సాధించడమే లక్ష్యంగా బయలుదేరిన భారత్ లక్ష్యాన్ని దాటేసి 29 పతకాలు గెలిచి పతకాల పట్టికలో 18వ స్థానంలో నిలిచింది. 64 సంవత్సరాల పారాలింపిక్స్ చరిత్రలో భారత్ పారాలింపిక్స్‌లో ఇప్పటివరకు 13 సార్లు పాల్గొని తొలి సారి అత్యధికంగా పతకాలు సాధించింది. రెండంకెల సంఖ్యలో పారిస్ ఒలింపిక్స్‌లో పతకాలు సాధించాలనే లక్ష్యంతో బరిలోకి దిగిన భారత బృందం 6 పతకాలకే పరిమితమైంది. పారిస్ మేయర్ అన్నె హిడాల్గో పారాలింపిక్స్ జెండాను అంతర్జాతీయ పారాలింపిక్ కమిటీ అధ్యక్షుడు ఆండ్రూ పార్సన్‌కు అందజేయగా, అతను లాస్ ఏంజెల్స్ మేయర్ కారెన్‌బస్‌కు ఇచ్చారు. అమెరికా జాతీయ జెండాను ఎగురవేసి ఆ దేశ జాతీయ గీతాన్ని వినిపించారు. అనంతరం ఒలింపిక్ టార్చ్‌ను ఆర్పివేయడంతో పారాలింపిక్ క్రీడలు అధికారికంగా ముగిశాయి. ముగింపు వేడుకల్లో పారాలింపిక్స్ జెండాను అందుకున్న తొలి నల్లజాతి మేయర్‌గా కారెన్ నిలిచారు

**పారాలింపిక్స్ సంక్షిప్త సమాచారం**

ప్రారంభం : 28/08/2024
ముగింపు : 08/09/2024
ప్రారంభ వేదిక : ప్లేస్ డి లా కాంకోర్డ్
ముగింపు వేదిక : స్టేడ్ డి ఫ్రాన్స్ స్టేడియం
ఫ్రాన్స్ జాతీయ దినోత్సవం : జూలై 14

- పారాలింపిక్ సంఘం అధ్యక్షుడు – ఆండ్రూ పార్సన్ (బ్రెజిల్)
- పారాలింపిక్ సంఘం ఉపాధ్యక్షుడు – డువాన్ కాలే (న్యూజిలాండ్)
- భారత్ పారాలింపిక్ సంఘం – దేవేంద్ర జజారియా
- భారత్ పారాలింపిక్ సంఘం ఉపాధ్యక్షుడు – సత్యప్రకాశ్
- పారిస్ మేయర్ – అన్నె హిడాల్గో
- భారత్ క్రీడల శాఖ మంత్రి – మన్‌సుఖ్ మాండవీయ
- భారత పారాలింపియన్స్ బృందానికి చెఫ్ డి మిషన్‌గా ఉన్నది సత్యప్రకాశ్

**ప్రారంభ వేడుకల్లో భారత పతాకధారులు**

1.భాగ్య శ్రీ జాదవ్
2.సుమిత్ అంటిల్

**ముగింపు వేడుకల్లో భారత పతాకధారులు**

1.ప్రీతి పాల్
2.హర్విందర్ సింగ్

**పారాలింపిక్స్ ప్రారంభకులు**

- ఇమ్మాన్యుయెల్ మాక్రాన్ (ఫ్రాన్స్ అధ్యక్షుడు)
- పారాలింపిక్స్ ముగింపు వేడుకలు (ఐపీసీ అధ్యక్షుడు) – ఆండ్రూ పార్సన్ (బ్రెజిల్)
- ప్రారంభ వేదిక – ప్లేస్ డి లా కోకార్డ్
- ముగింపు వేదిక – స్టేడ్ డి ఫ్రాన్స్
- ఫ్రాన్స్ జాతీయ గీతం – లా మార్సెలైన్
- పారాలింపిక్స్ మస్కట్స్ – ఫ్రిజియన్ క్యాప్
- మొత్తం పాల్గొనే దేశాలు – 170 (తటస్థ దేశాలు, శరణార్థి జట్లతో కలిపి)
- మొత్తం క్రీడాకారులు – 4,463
- మొత్తం క్రీడలు – 22
- మొత్తం క్రీడాంశాలు – 549
- క్రీడా వేదికలు – 18
- ఐపీసీ ఏర్పడింది – 22/09/1989 (అంతర్జాతీయ పారాలింపిక్ కమిటీ)
- ప్రధాన కార్యాలయం – బాన్ (జర్మనీ)
- మొత్తం క్రీడాంశాలు – 22
- మొత్తం పాల్గొన్న క్రీడాకారులు – 4,400
- తొలి పతకం గెలిచింది – డచ్ (నెదర్లాండ్స్) పారా సైకిలిస్ట్ కరోలిన్ గ్రూట్. మహిళల 500మీ ట్రయల్ సీ 45 విభాగంలో పసిడి గెలిచింది.
- తొలి పతకం గెలిచిన భారతీయ మహిళల టీ35 100.మీ పరుగులో కాంస్యం ప్రీతిపాల్ గెలిచింది.
- భారతీయ పారా షూటర్ అవనీ లేఖరా పారాలింపిక్స్‌లో 10 మీ ఎయిర్ రైఫిల్ ఎస్‌హెచ్1లో తొలి స్వర్ణం సాధించింది.
- భారత్ పాల్గొన్న క్రీడలు – 12
- భారత్ అథ్లెట్లు పోటీపడిన పతకాంశాలు – 69
- పారాలింపిక్స్‌లో భారత పురుష అథ్లెట్లు – 52
- పారాలింపిక్స్‌లో భారత మహిళా అథ్లెట్లు – 32
- భారత్ అథ్లెట్ల బృందం – 84
- భారత పారా అథ్లెట్ కోచ్ – సత్యనారాయణ

**భారత్ పాల్గొన్న క్రీడాంశాలు**

- పారాలింపిక్స్‌లో భారత్ మొదటిసారి 1968లో టెల్‌అవీవ్ (ఇజ్రాయిల్)లో పాల్గొంది.
- ఆర్చరీ, అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, కనోయింగ్, సైక్లింగ్, బ్లైండ్ జూడో, పవర్‌లిఫ్టింగ్, రోయింగ్, షూటింగ్, స్విమ్మింగ్, టేబుల్ టెన్నిస్, తైక్వాండో క్రీడల విభాగంలో పాల్గొంది.
- అథ్లెటిక్స్ నుంచి అత్యధికంగా 18 మంది పాల్గొంటున్నారు.

గమనిక ((స్వ)స్వర్ణం, (ర)రజతం, (కాం) కాంస్యం)

**పారాలింపిక్స్ 2024 విశేషాలు**

- పారాలింపిక్స్‌లో 170 (తటస్థ దేశాలు, శరణార్థుల జట్లతో కలిపి) పాల్గొంటే 74 దేశాలు ఏదో ఒక పతకం సాధించాయి.
- పాల్గొన్న దేశాల్లో 67 దేశాలు స్వర్ణాలు, 64 దేశాలు మాత్రమే రజతాలు సాధించాయి
- తటస్థదేశాల పేరుతో పారాలింపిక్స్‌లో దిగిన రష్యా, బెలారస్‌లు 26 స్వర్ణాలు, 22 రజతాలు, 23 కాంస్యాలు మొత్తం 71పతకాలు సాధించింది.
- చైనా వరసగా 6వ సారి పతకాల పట్టికలో 94 స్వర్ణాలు, 76 రజతాలు, 50 కాంస్యాలతో మొత్తం 220 పతకాలతో అగ్రస్థానంలో నిలిచింది.
- గ్రేట్ బ్రిటన్ వరసగా 10వ సారి పతకాల పట్టికలో 49 స్వర్ణాలు, 44 రజతాలు, 31 కాంస్యాలతో మొత్తం 124 పతకాలతో ద్వితీయ స్థానంలో నిలిచింది.

**పారిస్ పారాలింపిక్స్‌లో పాల్గొన్న క్రీడాకారులు 2024**

| క్రీడ | పురుషులు | మహిళలు | మొత్తం |
|---|---|---|---|
| ఆర్చరీ | 3 | 3 | 6 |
| అథ్లెటిక్స్ | 28 | 10 | 38 |
| బ్యాడ్మింటన్ | 7 | 6 | 13 |
| సైకిలింగ్ | 1 | 1 | 2 |
| జూడో | 1 | 1 | 2 |
| పారా కనోయింగ్ | 1 | 2 | 3 |
| పవర్ లిఫ్టింగ్ | 2 | 2 | 4 |
| రోయింగ్ | 1 | 1 | 2 |
| షూటింగ్ | 7 | 3 | 10 |
| స్విమ్మింగ్ | 1 | 0 | 1 |
| టేబుల్ టెన్నిస్ | 0 | 2 | 2 |
| తైక్వాండో | 0 | 1 | 1 |
| మొత్తం | 52 | 32 | 84 |

**భారత్ సాధించిన పతకాలు, ర్యాంకులు**

| సం. | స్వ | ర | కాం | పతకాలు | ర్యాంకు |
|---|---|---|---|---|---|
| 1972 | 1 | 0 | 0 | 1 | 25 |
| 1984 | 0 | 2 | 2 | 4 | 37 |
| 2004 | 1 | 0 | 1 | 2 | 53 |
| 2012 | 0 | 1 | 0 | 1 | 67 |
| 2016 | 2 | 1 | 1 | 4 | 43 |
| 2020 | 5 | 8 | 6 | 19 | 24 |
| 2024 | 7 | 9 | 13 | 29 | 18 |
| మొత్తం | 16 | 21 | 23 | 60 | |

- ఆతిథ్య దేశం పారిస్ 19 స్వర్ణాలు, 28 రజతాలు, 28 కాంస్యాలతో 75 పతకాలు సాధించి 8వ స్థానంలో నిలిచింది.
- మారిషస్, నేపాల్, శరణార్థి జట్లు తొలిసారి పతకాలు గెలుచుకున్నాయి.
- నేపాల్ ఇంతవరకు ఒక పతకం కూడా సాధించలేదు.

**పారాలింపిక్స్ 2024–భారత్**

- పారాలింపిక్స్ చరిత్రలో భారత్ ఇప్పటివరకు 60 పతకాలు గెలిస్తే, ఇందులో దాదాపు సగం ఈ పారాలింపిక్స్‌లో గెలిచినవే. ఇప్పటివరకు 17సార్లు జరిగిన పారాలింపిక్స్‌లో భారత్ 13 సార్లు మాత్రమే పాల్గొంది.
- 1968 నుంచి పాల్గొంటున్న భారత్ 2016 వరకు గెలిచినవి 12 పతకాలు మాత్రమే.
- ఈ పారాలింపిక్స్‌లో ట్రాక్ ఫీల్డ్‌లోనే 4 పసిడి పతకాలతో సహా 17 పతకాలు అత్యధికంగా సాధించారు.
- 2024లో 12 క్రీడల్లో పాలొన్న 5 క్రీడా విభాగాల్లోనే పతకాలు గెలిచింది
- భారత్ తొలిసారి జావెలిన్ త్రో ఎఫ్41లో నవదీప్ స్వర్ణం సాధించాడు.
- 1968 నుంచి పాల్గొంటున్నా ఏడుసార్లు మాత్రమే పతకాలు గెలిచి, ఇప్పటి వరకు మొత్తం 60 పతకాలు మాత్రమే భారత్ సాధించింది.
- 2024లో 7 స్వర్ణాలు, 9 రజతాలు, 13 కాం స్యాలు మొత్తం 29 పతకాలు సాధించి పట్టికలో 18వ స్థానంలో నిలిచింది.

**స్వర్ణాలు (7) గెలిచిన భారతీయులు**

1. అవనీ లేఖరా (రాజస్థాన్)
- పారా షూటర్ అవనీ లేఖరా పారాలింఫిక్స్‌లో 10 మీ ఎయిర్ రైఫిల్ ఎస్‌హెచ్1లో బంగారు పతకం సాధించింది. ఈమె గతంలో టోక్యో పారాలింపిక్స్‌లో స్వర్ణం సాధించి వరుసగా రెండు స్వర్ణాలు సాధించి రికార్డు నెలకొల్పిన తొలి భారతీయురాలు, టోక్యోలో కాంస్యం కూడ గెలిచింది. పారాలింపిక్స్ 2024లో తొలి స్వర్ణపతకం సాధించింది అవని లేఖరా.

2. నితేష్ కుమార్ (రాజస్థాన్)
- పురుషుల బ్యాడ్మింటన్ సింగిల్స్ ఎస్ఎల్3 కేటగిరీలో ఐఐటీ గ్రాడ్యుయేట్ నితేష్‌కుమార్ స్వర్ణాన్ని గెలుపొందాడు. ఈయన ఫైనల్లో డేనియల్ బెథెల్ (బ్రిటన్)పై గెలిచి విజేతగా నిలిచాడు.

3. సుమిత్ అంటిల్ (హర్యానా)
- పురుషుల జావెలిన్ త్రో ఎఫ్64 కేటగిరీలో డిఫెండింగ్ ఛాంపియన్ సుమిత్ అంటిల్ తన పసిడి పతకాన్ని నిలబెట్టుకున్నాడు. సుమిత్ అంటిల్ 70.59మీ విసిరి పసిడిని కైవసం చేసుకున్నాడు. పారాలింపిక్స్‌లో రెండు స్వర్ణాలు గెలిచిన మూడవ భారత ప్లేయర్‌గా సుమిత్ అంటిల్ నిలిచాడు. గతంలో దేవేందర్ ఝఝారియా, అవని లేఖరా రెండు స్వర్ణాలు గెలిచారు.

4. హర్విందర్ సింగ్ (హర్యానా)
- పురుషుల ఆర్చరీ రికర్వ్ ఓపెన్ విభాగంలో ఫైనల్లో హర్విందర్ 60తో పోలెండ్ క్రీడాకారుడు సిస్టెక్ లుకాజ్‌పై ఘనవిజయం సాధించి స్వర్ణాన్ని గెలిచాడు. ఆర్చరీ విభాగంలో పసిడి నెగ్గిన తొలి భారత ఆర్చర్ హర్విందర్ కావడం గమనార్హం. ఎడాదిన్నర వయస్సులో డెంగీ బారిన పడ్డ హర్విందర్‌సింగ్ ఆ సందర్భంగా ఇచ్చిన కొన్ని ఇంజెక్షన్లు వికటించి అతని కాళ్లు పనిచేయడం మానేశాయి.

5. ధరంవీర్ నైనా (హర్యానా)
- పురుషుల క్లబ్ త్రో ఎఫ్51లో ధరంవీర్ 34.92 మీ విసిరి స్వర్ణం గెలిచాడు. ఈ విభాగంలో నడుము కింది భాగం చచ్చుబడి పోయిన పారా అథ్లెట్లు పాల్గొంటారు. ఆ విభాగంలో ధరంవీర్‌తో పోటీపడ్డ అతని గురువు అమిత్‌కుమార్ చివరి స్థానంలో నిలిచాడు. గ్రామంలోని కాలువలో నీటి లోతును అంచనా వేయకుండా దూకగా ధరంవీర్ రాళ్లను తాకగా నడుము కింది భాగం చచ్చుబడిపోయింది.

6. ప్రవీణ్ కుమార్ (ఉత్తరప్రదేశ్)
- పురుషుల హైజంప్ టీ64/టీ44 విభాగంలో 2.08మీ ఎత్తు దూకి స్వర్ణాన్ని గెలిచాడు. టీ64 (మోకాలు కిందకి ఒకటి లేదా రెండు కాళ్లు దెబ్బతినడం) టీ44 (ఒక కాలు మోకాలు కింద దెబ్బ తినడం) విభాగాలను కలిపి ఫైనల్‌ను నిర్వహించారు. పారిస్‌లో హైజంప్ భారత్‌కు వచ్చిన మూడవ పతకం ఇది. ఇప్పటికే శరద్, మరియప్పన్ (టీ63) వరసగా రజతం, కాంస్యాలు గెలిచారు. ప్రవీణ్ కుమార్ పుట్టుకతోనే పొట్టికాలుతో పుట్టాడు. కోచ్ సత్యపాల్ సింగ్ శిక్షణలో క్రమంగా ప్రవీణ్‌కుమార్ మొక్కవోని దీక్షతో అనుకున్న లక్ష్యాన్ని సాధించాడు. ప్రవీణ్ కుమార్ టోక్యోలో రజతం, వరల్డ్ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో ఒక రజతం, ఒక కాంస్యం, ఇప్పుడు స్వర్ణం గెలిచాడు.

7. నవదీప్ (హర్యానా)

పురుషుల జావెలిన్ త్రో ఎఫ్41లో నవదీప్ స్వర్ణం దక్కించుకున్నాడు. మరుగుజ్జు విభాగంలో జావెలిన్ త్రో ఎఫ్41లో తొలుత ఇరాన్ అథ్లెట్ స్వర్ణం దక్కించుకోగా నవదీప్ రెండో స్థానంలో రజతం గెలుచుకొన్నాడు. అనూహ్యంగా ఇరాన్ అథ్లెట్‌పై అనర్హత పడటంతో స్వర్ణం నవదీప్ సొంతమయ్యింది.

అనంతారపు కృష్ణయ్య,
డైరెక్టర్,
శ్రీసాయి కోచింగ్ సెంటర్,
కోదాడ,
9948750605



విద్య, ఉద్యోగ సమాచారం

## మిలిటరీ స్కూళ్లలో ప్రవేశాలు

**రక్షణ శాఖ పరిధిలోని మిలిటరీ స్కూళ్లలో ప్రవేశ పరీక్ష ద్వారా ప్రవేశాలు. దేశంలోని అన్ని ప్రాంతాల వారు దరఖాస్తు చేసుకోవచ్చు. 6, 9వ తరగతుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. దీనికి సంబంధించిన నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో ఆ వివరాలు సంక్షిప్తంగా....**

- ఆర్ఎంసీ సెట్
- దేశవ్యాప్తంగా ఉన్న రాష్ట్రీయ మిలిటరీ పాఠశాలల్లో 2025–26 విద్యాసంవత్సరానికి ఆరో తరగతి, తొమ్మిదో తరగతిలో ప్రవేశానికి సంబంధించి కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (2025–26) నోటిఫికేషన్ విడుదలైంది.
- ప్రవేశాలు కల్పించే తరగతులు: 6, 9వ తరగతులు

**ప్రవేశాలు కల్పించే మిలిటరీ స్కూల్స్**

- చైల్ (హిమాచల్‌ప్రదేశ్)
- అజ్మీర్ (రాజస్థాన్)
- ధోల్‌పుర (రాజస్థాన్)
- బెల్గాం (కర్ణాటక)
- ఈ పాఠశాలల్లో 6– 12వ తరగతి వరకు ఉంటాయి.
- బాలబాలికలకు ప్రవేశాలు కల్పిస్తారు
- ఇవి రెసిడెన్షియల్ పబ్లిక్ స్కూల్స్
- ఎంపిక: రాష్ట్రీయ మిలిటరీ స్కూల్స్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఆర్ఎంఎస్ సెట్)–2025–26, ఇంటర్వ్యూ, మెడికల్ ఫిట్‌నెస్, రిజర్వేషన్ల ఆధారంగా
- **అర్హతలు:** 6వ తరగతిలో ప్రవేశం పొందడానికి విద్యార్థి ప్రభుత్వ/ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాల నుంచి 5వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. ప్రస్తుత విద్యాసంవత్సరంలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు
- 9వ తరగతిలో ప్రవేశాల కోసం ప్రస్తుత విద్యా సంవత్సరం 8వ తరగతి చదువుతున్నవారు లేదా ఉత్తీర్ణులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చు.
- **వయస్సు:** 6వ తరగతిలో ప్రవేశాల కోసం 2025, మార్చి 31 నాటికి 10– 12 ఏండ్ల మధ్య ఉండాలి.
- 9వ తరగతిలో ప్రవేశాల కోసం 2025, మార్చి 31 నాటికి 13 ఏండ్ల లోపు వయస్సు ఉండాలి.

**పరీక్ష విధానం**

- మల్టిపుల్ చాయిస్ విధానంలో ప్రశ్నలు ఇస్తారు
- 6వ తరగతి ఎంట్రన్స్‌టెస్ట్‌లో ఇంటెలిజెన్స్–50 మార్కులు, జీకే అండ్ కరెంట్ అఫైర్స్–50 ప్రశ్నలు, మ్యాథ్స్–50 ప్రశ్నలు, ఇంగ్లిష్ – 50 ప్రశ్నలు ఇస్తారు.
- ఈ ప్రశ్నలు 5వ తరగతి స్థాయిలో ఉంటాయి.
- ఇంటర్వ్యూకు 20 మార్కులు కేటాయించారు
- 9వ తరగతి ప్రవేశ పరీక్షలో మ్యాథ్స్ నుంచి 50 ప్రశ్నలు, సైన్స్– 50 ప్రశ్నలు, హిందీ – 20 ప్రశ్నలు, ఇంగ్లిష్–50 ప్రశ్నలు, సోషల్ సైన్స్ నుంచి 30 ప్రశ్నలు ఇస్తారు.
- ప్రశ్నలు 8వ తరగతి స్థాయిలో ఉంటాయి.
- ఇంటర్వ్యూకు 50 మార్కులు కేటాయించారు.
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** సెప్టెంబర్ 19
- **వెబ్‌సైట్:**http://www.rashtriya militaryschools.edu.in

పోటీ పరీక్షల ప్రత్యేకం

- కరెంట్ అఫైర్స్, పాలిటీ బిట్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# నిజాం హోదా లేని తెలంగాణ పాలకుడు ఎవరు?

పోటీ పరీక్షల ప్రత్యేకం
చరిత్ర బిట్స్



**సెప్టెంబర్ 9 తరువాయి...**

35. హాలి సిక్కా పేరుతో ప్రత్యేక నాణేలు ముద్రించినవారు?
1) మొదటి సాలార్ జంగ్
2) నసీరుద్దౌలా
3) నిజాం మీర్ కమ్రుద్దీన్
4) అఫ్జలుద్దౌలా

36. నిజాం రాజ్య సంస్థానాల్లో అతి పెద్దది?
1) వనపర్తి 2) గద్వాల
3) మునగాల 4) పాల్వంచ

37. చౌమహల్లా ప్యాలెస్ నిర్మాణం ఎవరి కాలంలో ప్రారంభించారు?
1) మొదటి సాలార్ జంగ్
2) సలాబత్ జంగ్
3) మీర్ మహబూబ్ అలీఖాన్
4) నిజాం ఉల్ ముల్క్

38. కింది వాటిలో సరైనదాన్ని గుర్తించండి.
ఎ. హాలి సిక్కా ఒక బంగారు నాణెం
బి. హాలి సిక్కా ఒక వెండి నాణెం
సి. హాలి సిక్కా ఒక రాగి నాణెం
డి. హాలి సిక్కా ఒక మిశ్రమ లోహ నాణెం
1) ఎ 2) బి
3) సి 4) డి

39. హైదరాబాద్ సంస్థానానికి సంబంధించి కింది వాటిని జతపరచండి.
1. మొదటి తపాల బిళ్ల ముద్రణ — ఎ. 1869
2. మహబూబియా పాఠశాల ప్రారంభం — బి. 1862
3. బ్యాంక్ ఆఫ్ బెంగాల్ ఏర్పాటు — సి. 1868
4. ఆంగ్ల పత్రిక దక్కన్ టైమ్స్ ప్రారంభం — డి. 1864
1) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి 2) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
3) 1–సి, 2–ఎ, 3–బి, 4–డి 4) 1–బి, 2–డి, 3–ఎ, 4–సి

40. నిజాం హోదా లేని తెలంగాణ పాలకుడు ఎవరు?
1) సికిందర్ జా 2) సలాబత్ జంగ్
3) నసీరుద్దౌలా 4) అఫ్జలుద్దౌలా

41. గద్వాల సంస్థానాధీశులు ఆచరించిన మతం?
1) శైవం 2) బౌద్ధం
3) వైష్ణవం 4) జైనం

42. గద్వాల సంస్థానానికి ఆద్యుడైన రాజా శోభనాద్రి అసలు పేరు?
1) సోమ శేఖర ఆనంద రెడ్డి
2) బుద్ధారెడ్డి
3) వీర కృష్ణారెడ్డి 4) పోలని రెడ్డి

43. కింది అంశాలను జతపరచండి.
సంస్థానం — మూల పురుషుడు
1. గద్వాల — ఎ. చెవిరెడ్డి
2. వనపర్తి — బి. వీర కృష్ణ భూపతి
3. అమరచింత — సి. బుద్ధారెడ్డి
4. కొల్లాపూర్ — డి. గోపాల్‌రెడ్డి
1) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
2) 1–సి, 2–బి, 3–డి, 4–ఎ
3) 1–బి, 2–సి, 3–ఎ, 4–డి
4) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ

44. కింది వాటిని జతపరచండి.
సంస్థానం — జిల్లా
1. ఆత్మకూరు — ఎ. మహబూబ్‌నగర్
2. మునగాల — బి. నల్లగొండ
3. పాల్వంచ — సి. భద్రాద్రి
4. సిర్నపల్లి — డి. నిజామాబాద్
1) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
2) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
3) 1–సి, 2–ఎ, 3–బి, 4–డి
4) 1–బి, 2–డి, 3–ఎ, 4–సి

45. జతపరచండి.
1. జాగీర్ భూములు — ఎ. బహుమతిగా ఇచ్చే భూములు
2. దివానీ భూములు — బి. వీటి ఆదాయం నిజాం వ్యక్తిగత ఖర్చులు
3. సర్ఫేఖాస్ భూములు — సి. వీటి ఆదాయం సంక్షేమ పథకాలకు వెచ్చిస్తారు
4. ఇనాం భూములు — డి. నిజాంకు సేవ చేసిన అధికారులకు ధారాదత్తం
1) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి 2) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
3) 1–ఎ, 2–డి, 3–బి, 4–సి 4) 1–సి, 2–ఎ, 3–డి, 4–బి

46. సరైన వ్యాఖ్యను గుర్తించండి.
ఎ. నిజాం పాలనలో తెలంగాణ రాజ్యంలో వచ్చిన మొదటి భూ సంస్కరణ చట్టం మల్ ఘుజారీ ల్యాండ్ రెవెన్యూ చట్టం
బి. ఈ చట్టం ప్రకారం వరుసగా 12 సంవత్సరాలు సాగు చేస్తున్న కౌలుదారులు శాశ్వత కౌలుదారులు అవుతారు
సి. ఈ చట్టాన్ని 1930లో ప్రవేశపెట్టారు
1) ఎ 2) బి
3) ఎ, సి 4) ఎ, బి

47. కింది స్థాయిలో పన్నులు వసూలు చేసే ఉద్యోగులను ఏమనేవారు?
1) దేశ్‌ముఖ్‌లు 2) జాగీర్దార్లు
3) పట్వారీలు 4) దేశ్‌పాండేలు

48. నిజాం రాజ్యంలో భూస్వాముల కోటలను ఏమనేవారు?
1) సంస్థానం 2) గడీ
3) ఆస్థానం 4) ఖిల్లా

49. తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రధాన పాత్ర పోషించిన గడీ ఏది?
1) విసునూరు గడీ 2) బేతవోలు గడీ
3) పోలంపల్లి గడీ 4) ఏదీకాదు

50. జతపరచండి.
గడీ — యజమాని
1. కంఠాత్మకూర్ — ఎ. పింగళి ప్రతాపరెడ్డి
2. విసునూరు — బి. రాపాక వెంకట రాంచంద్రారెడ్డి
3. కల్లెడ — సి. ఎర్రబెల్లి వెంకటేశ్వరరావు
4. పోలంపల్లి — డి. అనభేరి వెంకటేశ్వరరావు
1) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి 2) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
3) 1–సి, 2–ఎ, 3–బి, 4–డి 4) 1–బి, 2–డి, 3–ఎ, 4–సి

51. దోమకొండ సంస్థానం ఏ జిల్లాలో ఉంది?
1) మహబూబ్‌నగర్ 2) నిజామాబాద్
3) వరంగల్ 4) ఆదిలాబాద్

52. తెలుగులో మొదటి యక్షగానమైన సుగ్రీవ విజయం ఏ రాజు కాలం నాటిది?
1) ఇబ్రహీం కుతుబ్ షా
2) అబ్దుల్లా కుతుబ్ షా
3) అబుల్ హసన్ 4) ఎవరూ కాదు

53. దక్కన్ ఉర్దూ అనే మాండలిక ఉర్దూ భాషాభివృద్ధికి తోడ్పడిన కుతుబ్‌షాహీ పాలకుడు?
1) అబుల్ హసన్
2) ఇబ్రహీం కుతుబ్ షా
3) అబ్దుల్లా కుతుబ్ షా
4) ఎవరూ కాదు

54. ఎవరి పాలనా కాలాన్ని ఉర్దూ సాహిత్యానికి స్వర్ణ యుగంగా చెప్పుకొంటారు?
1) అబుల్ హసన్ తానిషా
2) సికిందర్ షా
3) అబ్దుల్లా కుతుబ్ షా
4) ఎవరూ కాదు

55. కూచిపూడి గ్రామాన్ని కూచిపూడి భాగవతులకు అగ్రహారంగా ఇచ్చిన సుల్తాన్?
1) అబుల్ హసన్ తానిషా
2) అబ్దుల్లా కుతుబ్ షా
3) సికిందర్ షా
4) మీర్ ఉస్మాన్ అలీఖాన్

56. సికింద్రాబాద్ నగర నిర్మాత ఎవరు?
1) నాసిరుద్దౌలా 2) సికిందర్ షా
3) అఫ్జలుద్దౌలా 4) ఎవరూ కాదు

57. బోధన్ చక్కెర ఫ్యాక్టరీని ఎవరు నిర్మించారు?
1) మీర్ ఉస్మాన్ అలీఖాన్
2) అబుల్ హసన్ తానిషా
3) సికిందర్ షా
4) అబ్దుల్లా కుతుబ్ షా

58. ప్రతిపాదన ఎ: ప్రతిఫలం ఇవ్వకుండా శ్రమను, జీవితాలను దోచుకోవడాన్ని వెట్టి విధానం అంటారు. ఈ వెట్టి నిజాం కాలంలో ప్రబలంగా ఉండేది
కారణం ఆర్: వెట్టిని బెగార్ అని కూడా అంటారు
1) ఎ, ఆర్ సరైనవే, ఆర్ ఎ కు సరైన వివరణ
2) ఎ, ఆర్ సరైనవే కానీ ఆర్ ఎ కు సరైన వివరణ కాదు
3) ఎ సరైనది, ఆర్ తప్పు
4) ఎ తప్పు, ఆర్ సరైనది

59. జోగిని ఏ సంప్రదాయానికి చెందింది?
1) వైష్ణవ సంప్రదాయం
2) శైవ సంప్రదాయం
3) వీర శైవం
4) ఏదీకాదు

60. హైదరాబాద్‌లో పురాతన కట్టడాలు ఎక్కువగా ఏ రకమైన సంస్కృతికి చెందినవి?
1) ఇండో పర్షియన్
2) ఇండో గ్రీక్
3) ఇండో యూరోపియన్
4) ఇండో ఆర్యన్

61. దేవదాసీ వ్యవస్థ ఏ సంప్రదాయానికి చెందింది?
1) వైష్ణవ 2) శైవ
3) వీర శైవ 4) ఆర్య

62. ప్రతిపాదన ఎ: మీర్ ఉస్మాన్ అలీఖాన్ తన జన్మదినం సందర్భంగా 1923, మార్చి 20న వెట్టి చాకిరీ పద్ధతిని నిలిపివేసే ఫర్మానా జారీ చేశాడు
కారణం ఆర్: భూస్వాములు, మహిళలు, బాలికలతో కూడా వెట్టి చాకిరీ చేయించుకుని దోపిడీ చేసేవారు. ఈ వ్యవస్థను నిర్మూలించాలని మీర్ ఉస్మాన్ అలీఖాన్ నిర్ణయించాడు
1) ఎ, ఆర్ సరైనవి, ఆర్ ఎ కు సరైన వివరణ
2) ఎ, ఆర్ సరైనవి, ఆర్ ఎ కు సరైన వివరణ కాదు
3) ఎ సరైనది, ఆర్ తప్పు
4) ఎ తప్పు, ఆర్ సరైనది

63. తెలంగాణలో జోగినుల సంస్కరణకు తీవ్రంగా ప్రయత్నించినవారు?
1) యామినీ పూర్ణ తిలకం
2) ముత్తులక్ష్మిరెడ్డి
3) భాగ్యరెడ్డి వర్మ
4) ఎవరూ కాదు

68. జతపరచండి.
1. ఆర్య సమాజం — ఎ. పండిట్ కమల్ ప్రసాద్ జీ మిశ్రా
2. బ్రహ్మ సమాజం — బి. నారాయణ గోవింద వెల్లింకర్
3. దివ్యజ్ఞాన సమాజం — సి. మేడం బావట్‌స్కీ
4. హిందూ సోషల్ క్లబ్ — డి. రాజా మురళీ మనోహర్ బహదూర్
1) 1–ఎ, 2–డి, 3–బి, 4–సి 2) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
3) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి 4) 1–సి, 2–ఎ, 3–డి, 4–బి

64. ప్రతిపాదన ఎ: జోగిని భవిష్యత్తు చెప్పడాన్ని 'రంగం' అంటారు
కారణం ఆర్: కుల పెద్దల సమక్షంలో అమ్మాయిని జోగినిగా మార్చే క్రతువును 'జోగుపట్టం' అంటారు
1) ఎ, ఆర్ సరైనవి, ఆర్ ఎ కు సరైన వివరణ
2) ఎ, ఆర్ సరైనవి, ఆర్ ఎ కు సరైన వివరణ కాదు
3) ఎ సరైనది, ఆర్ తప్పు
4) ఎ తప్పు, ఆర్ సరైనది

65. తెలంగాణలో భూస్వామ్య వ్యవస్థ లక్షణాలకు సంబంధించి కింది వ్యాఖ్యలను పరిశీలించండి.
ఎ. భూస్వాములు పేద దళితులకు అధిక వడ్డీలకు అప్పులిచ్చి, సదరు అప్పు తీరేవరకు వారిచేత నిర్బంధ చాకిరీ చేయించుకునేవారు. దీన్నే భగేళా వ్యవస్థ అంటారు.
బి. ఈ పద్ధతిలో అప్పు తీర్చకుండా మరణిస్తే వారి వారసులు సదరు అప్పు తీరే వరకు భూస్వామి వద్ద పని చేయాలి.
పై వాటిలో సరైన జవాబును గుర్తించండి.
1) ఎ 2) బి
3) ఎ, బి 4) ఏదీ కాదు

66. నిజాం కాలంలో ఇతర మతస్థులను ఇస్లాంలోకి మార్చడానికి ఏర్పాటు చేసిన సంస్థ?
1) బాబ్రిడ్ ఇస్లాం
2) తబ్లీగ్ ఇస్లాం
3) ఇస్లాం 4) ఏదీకాదు

67. హైదరాబాద్‌లో 1892లో ఏర్పడిన ఆర్య సమాజ్ శాఖ మొదటి అధ్యక్షుడు ఎవరు?
1) పండిట్ కమల్ ప్రసాద్‌జీ మిశ్రా
2) ఆదిపూడి సోమనాథరావు
3) స్వామ శ్రద్ధానంద
4) వందేమాతరం రామచంద్రరావు

69. 'హైదరాబాద్ ఒక సువిశాల చెరసాల' అని పేర్కొన్న ఆర్య సమాజ్ నాయకుడు ఎవరు?
1) స్వామి దయానంద సరస్వతి
2) వందేమాతరం రామచంద్రరావు
3) పండిట్ నరేంద్ర జీ
4) స్వామి శ్రద్ధానంద

**జవాబులు**

| | | | |
|---|---|---|---|
| 35. 4 | 36. 2 | 37. 2 | 38. 2 |
| 39. 1 | 40. 2 | 41. 3 | 42. 1 |
| 43. 2 | 44. 1 | 45. 2 | 46. 4 |
| 47. 3 | 48. 2 | 49. 1 | 50. 1 |
| 51. 2 | 52. 1 | 53. 2 | 54. 3 |
| 55. 1 | 56. 2 | 57. 1 | 58. 2 |
| 59. 3 | 60. 1 | 61. 1 | 62. 1 |
| 63. 3 | 64. 2 | 65. 3 | 66. 2 |
| 67. 1 | 68. 3 | 69. 3 | |

సత్యప్రకాశ్
ఏకేఆర్ స్టడీసర్కిల్
వికారాబాద్